21న గురుకులం సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కాకినాడ

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అయిదో తరగతి, 10వ తరగతి, జూనియర్ ఇంటర్, సీనియర్ ఇంటర్ మిగులు సీటఉల భర్తీకి ఈ నెల 21న కౌనెలింగ్ నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సాంబమూర్తి నగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆరోజు ఉదయం 10 గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదవ తరగతి, ఇంటర్ మిగులు సీట్లు కూడా భర్తీ చేస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన ఎస్సి, ఎస్‌టి బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలనికలెక్టర్ తన ప్రకటనలో కోరారు.

సమస్యల సుడిలో ఆశాలు

- అరకొర వేతనాలతో అవస్థలు
- అందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- కూటమి సర్కారు నిర్లక్ష్యం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఏ ప్రభుత్వం మారినా ఆశ వర్కర్ల సమస్యలు మాత్రం తీరడం లేదు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగానే మిగిలిపోతున్నాయి. అధికారంలోకి రావడం కోసం అన్ని వర్గాలకూ ఇచ్చినట్టుగానే ఆశాల న్యాయమైన డిమాండ్ల కోసం కూడా పాలకులు అనేక వాగ్దానాలు చేశారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధి కనబరచడం లేదు. నిరంతరం విధులు నిర్వర్తిస్తున్న ఆశా వర్కర్లను ధరల భారం తీవ్రంగా వెంటాడుతోంది. కుటుంబాలను పోషించుకునేందుకు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. గత వైసిపి మాదిరిగానే కూటమి ప్రభుత్వం కూడా నిరుద్యోగులకు ప్రభుత్వ పథకాలను దూరం చేస్తోంది. ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తుంది.

అరకొర వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న వైనం

కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 3,200 మంది ఆశా కార్యకర్తలు పని చేస్తున్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని, రాజకీయ వేధింపులు నిలుపుదల చేయించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని తదితర అనేక డిమాండ్లతో అనేకసార్లు ఆందోళనలు నిర్వహిస్తున్నారు ప్రభుత్వానికి విజ్ఞాపనలు అందిస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో గతేడాది ఫిబ్రవరిలో రాష్ట్రస్థాయి అధికారులతో చర్చలు జరిగాయి. ఆశలు అడుగుతున్నా న్యాయమైన డిమాండ్లపై ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను త్వరలోనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైసిపి అధికారం కోల్పోయింది. దీంతో హామీలన్నీ పక్కకు పోయాయి. తాము అధికారంలోకి వస్తే ఆశాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని కూటమి నేతలు చెప్పుకొచ్చారు. వాటిపై కూడా ఆశలు వదులుకోవాల్సిందేనా అంటూ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పప్పులు, బియ్యం, కూరగాయలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు విద్యుత్, రవాణా ఛార్జీలు, చెత్త పన్ను అంటూ ఇలా గత ప్రభుత్వం పేదలపై అనేక భారాలను మోపింది. అందులో ఆశా వర్కర్లు కూడా ఉన్నారు. మరో వైపు ఇటీవల నిత్యావసరాల సరుకుల ధరలు పైపైకి ఎగబాగుతున్నాయి. దీంతో ప్రస్తుతం ఇచ్చే అరకొర వేతనం నెలలో పది రోజులకు కూడా సరిపోని పరిస్థితి ఏర్పడింది. దీంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే దుస్థితికి చేరారు.

సంక్షేమానికి ఎసరు

గత ప్రభుత్వం మాదిరిగా తమ ప్రభుత్వం కూడా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఆశాలకు కూడా వీటిని వర్తింపచేస్తామని హామీ ఇచ్చారు. కూటమి సర్కార్ సైతం సంక్షేమానికి పూర్తిగా ఎసరు పెట్టిందని వర్కర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆశాలు సహజ మరణం పొందితే మట్టి ఖర్చుల నిమిత్తం రూ.20 వేలు, వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచుతామని, ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజనా పథకం (పిఎంబిబి జెజెవై) అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పుకొచ్చింది. 50 ఏళ్ల లోపు వాళ్లకు మాత్రమే అవకాశం కల్పింస్తామన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇస్తామంటున్న హామీని కూడా అమలు చేయడం లేదు. ఇప్పుడిస్తున్న రూ.10 వేలు కుటుంబ పోషణకు సరిపడక అప్పులు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2019లో ఆరేళ్ళ క్రితం పెంచిన వేతనాలు అమలు వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయని చెబుతున్నారు. ప్రభుత్వం నిరుపేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా వీరికి అందడం లేదు. ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రుణాలు కూడా ఇవ్వడం లేదు. వర్కర్ ఇంటిలో అర్హులైన వారికి పెన్షన్ సదుపాయం కూడా కల్పించడం లేదు. ఆశా వర్కర్ భర్త ఉపాధి పనికి వెళదామన్నా కూడా అవకాశం కల్పించడం లేదు.

విధి నిర్వహణలో ఆశా వర్కర్ (ఫైల్ ఫోటో)

పథకాలను దూరం చేయడం సరికాదు

అరకొర వేతనం ఇస్తూ ప్రభుత్వం ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాలను నిలిపివేయడం తీవ్ర అన్యాయం. పెరుగుతున్న ధరలతో పోలిస్తే వీరికిస్తున్న వేతనం ఏమాత్రం సరిపోదు. కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలి.

- జి.బేబీ రాణి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కాకినాడ.

పని ఒత్తిడి పెరిగింది

వివిధ సర్వేల పేరుతో ప్రభుత్వం ఆశాలపై ఒత్తిడి పెంచుతోంది. కానీ కనీస వేతనాలు ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు రాజకీయ నాయకులు అధికారుల వేధింపులు ఇటీవల బాగా పెరిగిపోయాయి. వైజాగ్ ఆరోగ్య సేవలో విధిగా పాల్గొంటున్న ఆశాలపై వివక్ష చూపుతున్నారు వెంటనే కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను వీరికి అందివ్వాలి.

- చంద్రమళ్ల పద్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి.

ఆసుపత్రిలో విద్యార్థినులను పరామర్శిస్తున్న తహశీల్దార్ రమేష్

వడదెబ్బకు కుప్పకూలిన విద్యార్థులు

ఆసుపత్రికి ఆరుగురి తరలింపు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాండ్రేగుల జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని ఆరుగురు విద్యార్థులు వడదెబ్బకు కుప్పకూలి పోవడంతో ఆసుపత్రికి తరలించారు. గురువారం ఉదయాన్నే వర్షం కురిసి విపరీతమైన ఎండ కాసింది. ఎప్పటిలాగే విద్యార్థులు స్కూల్‌కు వచ్చారు. వారిలో 7, 8, 10 తరగతుల విద్యార్థినులు మేరీ, పి.దివ్య, ఎ.గనిలక్ష్మి, జి.దుర్గాభవాని, సిహెచ్.దివ్య, ఎం.పావని పాఠశాల ఆవరణంలో అస్వస్థతకు గురై పడిపోయారు. వెంటనే స్కూల్ హెచ్‌ఎం నాగేశ్వరరావు విద్యార్థినుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు వచ్చి ఆసుపత్రులకు తీసుకువెళ్లారు. ఇద్దరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందగా, నలుగురు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. విద్యార్థులను తహశీల్దార్ జెవిఆర్.రమేష్, ఎఎంఇఒ స్వామి పరామర్శించారు. విద్యార్థినుల పరిస్థితి గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రణీత్‌ను అడగ్గా అందరూ బాగానే ఉన్నారని డీహైడ్రేషన్‌కు గురయ్యారని తెలిపారు. విద్యార్థినులను వైసిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ తోట నరసింహం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు.

అక్షరాంధ్రలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమంలో అధికారులందరూ భాగం అవ్వాలని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమానికి సంబంధించిన జిల్లాస్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2023లో నిర్వహించిన క్యాస్ట్ సర్వే ద్వారా 3,39,963 మంది వయోజనులైన నిరక్షరాస్యులను కాకినాడ జిల్లాలో, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల శాఖల ద్వారా గుర్తించినట్టు తెలిపారు. వారి నుండి కాకినాడ జిల్లాలో మొదటి విడతగా 2025-26లో 1,03,081 మంది వయోజనులైన నిరక్షరాస్యులను తీసుకుని వారిని అందరిని అక్షరాస్యులుగా చేయడానికి సంబంధిత శాఖల ద్వారా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తదుపరి మూడేళ్లలో మొత్తం 3,39,963 మంది నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా చేసి కాకినాడ జిల్లాను అక్షరాస్యతలో మొదటి స్థానంలోకి తీసుకుని రావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రేషన్ సరుకులు పూర్తి స్థాయిలో ఇవ్వాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

కార్డుదారులందరికీ పూర్తిస్థాయిలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీలోగా రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్నారు. 25 నుండి నెలాఖరు వరకూ వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్నారు. 15వ తేదీ లోగా రేషన్ సరుకులు పంపిణీ పూర్తయినప్పటికీ 15వ తేదీ వరకు రేషన్ షాపులు తెరిచి ఉంచాలన్నారు. ఇతర ప్రాంతాలకు సంబంధించిన వారికి రేషన్ సరుకులు పంపిణీ చేసినప్పుడు రేషన్ షాపులో సరుకులు లేకపోతే కార్డుదారులను మరో షాపుకు పంపించాలన్నారు. ఎంఎస్ఒ భారతి, రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు ధరణికోట రాజు, రెడ్నం కొండబాబు, ఆర్‌సి అమ్మాజీ, కనపర్తి త్రిమూర్తులు పాల్గొన్నారు.

సీటు వచ్చిందన్నారు.. అంతలోనే పొమ్మన్నారు..

ప్రజాశక్తి - జగ్గంపేట

తమ అమ్మాయిని గురుకుల పాఠశాలలో చేర్చుకోవాలని పిడతమామిడికి చెందిన వాకడ వెంకటలక్ష్మి కోరారు. బిసి కులానికి చెందిన వెంకటలక్ష్మి తమ కుమార్తె అర్చనకు 7వ తరగతి సీటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. సీటు కాకినాడలో రావడంతో ఆమె నిరాకరించి మల్లవరం పాఠశాలలో జాయిన్ చేశారు. బుధవారం స్థానిక గురుకుల బాలికల వసతిగృహం నుండి ఫోన్ చేసి అమ్మాయికి సీటు ఇక్కడ ఇస్తాం అని చెప్పడంతో చదువుతున్న చోట టిసి తీసుకుని వచ్చారు. తీరా వారు అక్కడకు వచ్చాక ఫోన్ పొరపాటున చేశామని ఉపాధ్యాయురాలు చెప్పడంతో వెంకటలక్ష్మి, ఆమె బంధువులు ఆగ్రహించారు. తమ అమ్మాయికి సీటు ఇచ్చి న్యాయం చేయాలని ఆమె కోరారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ క్లారిస్‌ను వివరణ కోరగా ఫోన్ చేయడం వాస్తవమేనని, ఎస్‌సి విద్యార్థిని అనుకుని ఫోన్ చేశామని తెలిపారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా ప్రయత్నాలు చేయాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకట్రావు అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్‌కె.దుర్గాదేవి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బాలల సంక్షేమ, పరిరక్షణ కమిటీ అధికారులకు మండల స్థాయిలో బాలల పరిరక్షణ, చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.వెంకట్రావు హాజరై మాట్లాడారు. బాల్య వివాహాల నివారణ బాధ్యత గ్రామ స్థాయి కమిటీ అధికారులందరికీ ఉందని తెలిపారు. ఈ బాల్య వివాహాలు సామాజిక రుగ్మత కాబట్టి బాల్య వివాహాలు గురించి విస్తతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాలల స్నేహ పూరిత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, బి.దుర్గారాణి, లలితా నిర్మల, వి.సారమ్మ, సర్పంచులు పి.దొరబాబు. కె.చిన్నా, బి.రాణి, ఎస్.పెదఅప్పారావు పాల్గొన్నారు.

అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి-పెద్దాపురం

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక చల్లావారి గరువు, సుందరయ్య నగర్, గౌరీకోనేరు కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ అదానీకి అనుకూలంగా గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ప్రజలకు వివరించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తర్వాత జరిగే పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దారపురెడ్డి సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, దారపురెడ్డి కృష్ణ, రొంగల సుబ్బలక్ష్మి, సిరపరపు శ్రీనివాస్, నెక్కల నరసింహమూర్తి, గరగపాటి పెంటయ్య, క్రాంతి కుమార్, చల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

బిఎల్‌ఒలకు శిక్షణా తరగతుల ముగింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

బూత్ లెవెల్ అధికారులకు నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు గురువారం ముగిశాయి. ఢిల్లీలో శిక్షణ పొందిన డిటి కాంతారావు ఆధ్వర్యంలో రోజుకి 50 పోలింగ్ బూత్‌ల వారీగా బిఎల్‌ఒలకు బాధ్యతలు, ఓటర్ నమోదు, ఓటరు తొలగింపు, సవరణ, వలస ఓటర్ల సమాచారం అప్‌డేట్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ముగింపు సభలో ఆర్డిఓ శ్రీరమణి, తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి లక్ష్మి కుమారి పాల్గొన్నారు.

రైతుల సహకారంతో సొసైటీల అభివృద్ధి

ప్రజాశక్తి-గండేపల్లి

రైతులకు సొసైటీల ద్వారా సహాయ సహకారాలు అందించాలని, రైతులు సహకరిస్తే సొసైటీలు మరింత అభివృద్ధి చెందుతాయని టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. గురువారం గండేపల్లిలో సహకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండేపల్లి మండలంలో ఆరు సొసైటీలకు త్రీమెన్ కమిటీలు వేసినట్టు తెలిపారు. కమిటీ చైర్మన్ డైరెక్టర్లు రైతులకు అన్ని విధాలా సహకారాలు అందించి వారి సహకారంతో సొసైటీలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. గండేపల్లి కమిటీ చైర్మన్‌గా కంటిపూడి సత్యనారాయణ డైరెక్టర్గా కంటిపూడి రామయ్య గొల్లవిల్లి అన్నవరం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, సీనియర్ నాయకులు కోర్పు లచ్చయ్య దొర, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, జిల్లా ఉపాధ్యక్షుడు కోర్పు సాయి తేజ, వైస్ ఎంపిపి కుంచే రాజా, అడబాల భాస్కరరావు, అడబాల ఆంజనేయులు, పాలకుర్తి ఆదినారాయణ, కందుల కొండయ్య చౌదరి, దిడ్డి వెంకటరాజు. బొల్లంరెడ్డి రామకృష్ణ, చాగంటి సత్యనారాయణ, సిఇఒ పి.కనకరాజు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌తో సొసైటీ అధ్యక్షులు

ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

రబీకు సరిపడా ఎరువుల నిల్వలు

ప్రజాశక్తి - సామర్లకోట

జిల్లాలో రబీ సీజన్‌కు సరిపడా ఎరువులు నిలువలు ఉన్నాయని ఎటువంటి కొరతా లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.విజయకుమార్ తెలిపారు. మండలంలోని జి.మేడపాడు పెదబ్రహ్మదేవం, పిఎసిఎస్ సొసైటీలో ని ఎరువుల నిల్వలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎరువులు తక్కువగా వాడి భూసారాన్ని, పర్యావరణాన్ని రక్షించాలని రైతులకు సూచించారు. జిల్లాలో ఎటువంటి ఎరువుల కొరతా లేదన్నారు. రెండు సొసైటీలో ఎరువుల భౌతిక నిల్వలకు రికార్డులకు ఎటువంటి తేడా లేదని సరిపోయిందని ఆయన చెప్పారు. మార్క్ ఫెడ్ మేనేజర్ మంజుల, వ్యవసాయ శాఖ ఎడిఎ కె.దుర్గాలక్ష్మి, వ్యవసాయ అధికారి వి.మురళీధర్, ఎఇఒ జిరూప, జి.మేడపాడు, పాలకుర్తి భావన్నారాయణ, సునీత, సాంబశివరావు రైతులు పాల్గొన్నారు.

ఆదిత్యలో పాలిటెక్నిక్ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్య ప్రాంగణంలోని ఆదిత్య గ్రూప్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన ఇసిఇ, మెకానికల్, సిసిఎన్, సివిల్ బ్యాంక్‌కు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు నేటి నుంచి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషా రెడ్డి అధ్యక్షత మాట్లాడారు. విద్యార్థులు తమ కర్తవ్యాన్ని లక్ష్యాలను నిరంతరం గుర్తెరిగి మసలుకోవాన్నారు. ఆదిత్యపై అపార నమ్మకంతో తమ చిన్నారులను తమ సంస్థలో చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థి ఉన్నతికి ఆదిత్య యాజమాన్యం ఎల్లవేళలా కృషి సల్పుతోందని, తల్లిదండ్రులు తమ వంతు సహకారం ఆదిత్యకు అందిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం ఎంతో సులభమని తెలిపారు. విద్యారుల తల్లిదండ్రులు తమ తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తరచూ కళాశాలకు వచ్చి వారి విద్యా పరమైన, హాజరు తదితర సమాచారం తెలుసుకోవాలని సూచించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు అధిక శాతం పేద, దిగువ మధ్యతరగతికి చెందిన కుటుంబాలకు చెందిన వారు కావున విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌టివివిఎస్.కుమార్, డీన్ ఎ.మాధవరావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ సతీష్ మాట్లాడారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- సామర్లకోట

సామర్లకోట సబ్‌స్టేషన్ పరిధిలోని శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాత్రుల వీధి, చిన్నవీధి, బళ్ల మార్కెట్, గాంధీ బొమ్మ సెంటర్, కొమర వీధి, బ్రౌన్ పేట, పెద్ద బజారు, ఇస్మాయిల్ నగర్, పెన్షన్ లైన్, మెహర్ కాంప్లెక్స్, అయోధ్యరామపురం, పోస్ట్ ఆఫీస్, అంబటి వారి వీధి, అగ్రికల్చర్ పార్క్, భీమేశ్వర స్వామి ఆలయం, వాటర్ వర్క్స్, అయ్యప్ప స్వామి వీధి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, వీడియో ట్రైనింగ్ సెంటర్, 11 కెవి.బ్రౌన్ పేట ఫీడర్ పరిధిలో బ్రౌన్ పేట, గణేష్ కాలనీ, సీతారామ కాలనీ, సూది గుడి, యానాదుల కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

ఎన్నికల హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-పిఠాపురం

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్టు వైసిపి పిఠాపురం ఇన్‌ఛార్జి, మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ విమర్శించారు. గురువారం స్థానిక మున్సిపల్ కళ్యాణ మండపంలో పార్టీ కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం పట్టణ అధ్యక్షులు రావుల మాధవరావు అధ్యక్షత నిర్వహించారు. వంగా గీత మాట్లాడుతూ సంవత్సరం కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు. తల్లికి వందనం, రైతు భరోసా, ధాన్యం కొనుగోలు అంశాల్లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. ధాన్యం కొనుగోలు చేస్తున్నా నేటికీ రైతులకు డబ్బులు ఇవ్వలేదని, రైతు భరోసా నేటికీ జమ చేయలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్.జగన్ ప్రవేశపెట్టిన ఏ పథకాలూ ఇవ్వకపోగా ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల సైతం నేటికీ పూర్తిస్థాయిలో అమలుచేయకపోగా, అన్నీ కోతలు విధిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వర్ధినీడి సుజాత, గండేపల్లి బాబి, కరణం చిన్నారావు, పశ్చిమల్ల జ్యోతి అప్పలరాజు, కె.దత్తుడు, ఎకెవై.రెడ్డి, విఎస్.రెడ్డి, బి.సాయి, శ్రీను, వజ్రపు వీరేష్, బాబీ, రాజబాబు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వయోవృద్ధుల సంక్షేమ, సహాయ పథకాలపై గురువారం పెద్దాపురం పట్టణ పరిధిలోని దర్గా సెంటర్, పాత బస్టాండ్ ప్రాంతాలలో కళా రూపాల ద్వారా అవగాహన కల్పించారు. వీరనాల కృష్ణ బృందం ఆధ్వర్యంలో ఈ కళాజాతా నిర్వహించారు. వృద్ధులకు పింఛను అర్హతలు, పిల్లలు తల్లిదండ్రులను చూడకపోతే వారికి ప్రతి నెల రూ.10 వేల భరణం అందించే చట్టాలపై అవగాహన కల్పించారు.

కార్టూ'నిజం'



మద్యం అనర్థాలపై ప్రచారం

ప్రజాశక్తి-తొండంగి

మద్యం మత్తులో అమ్మమ్మనే మనవడు హత్య చేసిన సంఘటన దురదష్టకరమని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్ సూర్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు గురువారం సూర్యనారాయణ నర్సిపేట గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. హత్య సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మద్యానికి బానిసైన జాన్ తరచుగా తల్లి సంధ్యతో డబ్బుల కోసం గొడవపడేవాడని, గత శనివారం మద్యం సేవించి తల్లిపై దాడి చేయబోగా ఆమె తప్పించుకోవడంతో ఇంట్లో మంచానికే పరిమితైన అమ్మమ్మను హత్య చేశాడని బాధిత కుటుంబం కుటుంబం బోరున విలపించింది. అనంతరం మద్యం వల్ల కలిగే అనర్థాలపై ఆ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఎన్.సూర్యనారాయణ మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల కుటుంబ తగాదాలు, హత్యలకు కారణమవుతున్నాయన్నారు, మద్యం అమ్మకాలను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.కామేశ్వరి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.సింహాచలం పాల్గొన్నారు.

బాధిత కుటుంబంతో మాట్లాడుతున్న సూర్యనారాయణ

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

ఒక చోరీ కేసులో పాత నిందుతులు ఇద్దరిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి వై.శ్రీకాంత్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని రఘుదేవపురం గ్రామంలో ఈ నెల 6వ తేదీ నుంచి 12వ తేదీ మధ్య జరిగిన చోరీపై కేసు నమోదు చేసి విచారించినట్లు తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి పోలీసులు ముగ్గళ్ళ గ్రామంలో ఈ కేసులో నిందుతులను అరెస్టు చేసి వారి నుంచి ఉంగరం, 750 గ్రాముల విలువైన వెండి వస్తువులు, రూ.1.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలపారు. దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన నీలంశెట్టి వెంకటవాసు, రాజానగరంకు చెందిన గొడ్డు భానుశివశంకర్‌లుగా గుర్తించామని, వీరు జల్సాలకు అలవాటు పడి, సులువుగా డబ్బు సంపాదించేందుకు మోటార్ సైకిళ్లను దొంగిలించి, ఆపై వాటిని విక్రయించి జల్సాలు చేస్తున్నారని తెలిపారు. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 14 కేసులు నమోదయ్యాయని ఆయన వివరించారు. నిందుతులను అరెస్టు చేయడంలో కృషి చేసిన హెచ్‌సి వాసంశెట్టి శ్రీను, కానిస్టేబుళ్లు కుమార్, రమేష్‌లను ఆయన అభినందించారు.

ట్రాక్టర్ దహనం ఘటనపై కేసు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గుర్తు తెలియని అపరిచిత వ్యక్తులు బుధవారం అర్థరాత్రి ట్రాక్టర్ ను దహనం చేశారు. దీనిపై బాధితుడు గురువారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి.. కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామానికి చెందిన రైతు త్సవటపల్లి సత్యనారాయణకు ముమ్మిడివరం మండల పరిధిలో అయినాపురం పంచాయతీ శివారులోని వ్యవసాయ పొలంలో ఉన్న ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. అతను ఉదయం పొలం వెళ్ళి చూసేటప్పటికీ కాలిపోయి ట్రాక్టర్ ఉంది. దీనిపై అనుమానం వ్యక్తం చేస్తూ రైతు సత్యనారాయణ ఫిర్యాదుతో అమలాపురం డిఎస్‌పి ఆదేశాల మేరకు సిఐ మోహన్ కుమార్, ఎస్ ఐ జ్వాలా సాగర్ డాగ్ స్క్వాడ్ ను రప్పించారు.ట్రాక్టర్ దహనం చేసిన ప్రదేశాన్ని డాగ్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించి, తనిఖీ చేయగా డాగ్ స్క్వాడ్ ఆయా ప్రదేశాలలో తిరిగి కోళ్ల పారం దగ్గరికి వెళ్ళి ఆగిపోయిందని పోలీసులు తెలిపారు. నిందితులను గుర్తించి తర్వాతగతిన పట్టుకొని కేసు ఛేధిస్తామని పోలీసులు తెలిపారు. సంఘటన ప్రదేశానికి సర్పంచ్ తదితరులు పరిశీలించారు.

ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ఖండవల్లి పరిధిలో జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన నార్కిమెల్లి వెంకటేశ్వరరావు (42) గురువారం తెల్లవారుజామున పంగిడి నుంచి మెటల్ తీసుకెళ్లేందుకు వచ్చాడు. ఖండవల్లి సెంటర్‌లో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన ఐరన్ డ్రమ్ములను గమనించకుండా వేగంగా ట్రాక్టర్‌ను నడిపే క్రమంలో సడన్ బ్రేకులు వేశాడు. ట్రాక్టర్ డ్రమ్మును ఢీకొట్టడంతో ట్రాక్టర్ యూటర్న్ తిరిగిపోయింది. దీంతో డ్రైవర్ ట్రాక్టర్‌పై నుంచి కింద పడిపోయాడు. ట్రాక్టర్ ట్రక్కు టైరు అతనిపైకి ఎక్కేసింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య వెంకటలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

పేకాడుతున్న నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-పెద్దాపురం

దివిలి గ్రామ శివారులో పేకాట శిబిరంపై గురువారం ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.10,050 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ మౌనిక మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు. ఎక్కడైనా జూదాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిపితే వారికి తగిన పారితోషికం ఇస్తామని ఆమె ప్రకటించారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -రౌతులపూడి

రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిలో మనస్తాపంతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. రౌతులపూడికి చెందిన లోకవారపు చిన్న అప్పలనాయుడు (79) 20 ఏళ్లుగా ఆయాసం, కడుపునొప్పి, గుండె సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్నాడు. రెండు రోజులుగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం రాత్రి లుంగీ, రుమాలుతో ఆస్పత్రి ఆవరణలో ఉన్న మామిడి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

మోటార్ సైకిల్ చోరీపై కేసు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇంటి ఆవరణలో పెట్టిన మోటార్ సైకిల్ ఒక వ్యక్తి దొంగలించుకు పోయిన సంఘటన సిసి కెమెరాలు రికార్డు అయింది. దీనిపై బాధితుడు పాయసం సత్య ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. వివరాలు ఇవి.. నగర పంచాయతీ పరిధిలోని క్రాప చింతలపూడి గ్రామానికి చెందిన బాధితుడు బుధవారం రాత్రి తన ఇంటి ఆవరణలోని మోటార్ సైకిల్ ను పార్కు చేశాడు. అయితే ఆమోటార్ సైకిల్‌ను అర్ధరాత్రి సమయంలో ఒక వ్యక్తి దొంగలించిన దృశ్యం సిసి కెమెరాలో రికార్డు అయ్యింది.దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సారా బట్టీలపై దాడులు

ప్రజాశక్తి - గోకవరం

ఇటికాయలపల్లి శివారులో నిర్వహిస్తున్న సారా బట్టీపై ఎస్ఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 30 లీటర్ల సారాని స్వాధీనం చేసుకున్నారు. 400 లీటర్ల బెల్లపు ఊటని ధ్వంసం చేశారు. రంపఎర్రంపాలెం గ్రామ శివారులో సారా బట్టీపై దాడి చేసి 10 లీటర్ల సారాని స్వాధీనం చేసుకున్నారు. 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

19న రాజ్యాంగంపై సదస్సు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 19న సాయంత్రం 6 గంటలకు స్థానిక కచేరిపేట యుటిఎఫ్ హోమ్‌లో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం - సెక్యులరిజం, సోషలిజం అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా నిర్వహిస్తున్న సదస్సులలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో మాజీ ఎంఎల్‌సి ఎంవిఎస్ శర్మ ముఖ్య వక్తగా పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సుకి అందరూ ఆహ్వానితులే అని గోవిందరాజులు ఆ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా తోట సుధీర్ పుట్టిన రోజు

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ పుట్టినరోజు వేడుకలను కూటమి నాయకులు, అభిమానులు మధ్య ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాకినాడ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అట్ల సత్యనారాయణ, జగ్గంపేట ఇన్‌ఛార్జి తుమ్మల బాబు, నున్న దొరబాబు తదితరులు కేక్ కట్ చేయించి శాలువా కప్పి సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుదీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకట రమణ, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చెన్నంశెట్టి గోవిందరాజుల దుర్గ భవాని, సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, బడే కృష్ణ, నల్లపాటి షణ్ముఖ గణేష్, శివాజీ, మణికంఠ, పాల్గొన్నారు.

తపాలా భవనం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక టిటిడి కల్యాణ మండపం వద్ద కాశీరాజు చెరువు గర్భంలో రూ.కోటీ 70 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తపాలా భవనాన్ని గురువారం కేంద్ర కమ్యూనికేషన్, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, పోస్టల్ సూపరింటెండెట్ నాగేశ్వర రెడ్డి, అసిస్టెంట్ సూపరింటెండెంట్‌లు అనిల్ అంబేద్కర్, రామకృష్ణ, రమణమూర్తి, సిబ్బంది బ్రహ్మనాయక్, లక్ష్మణరావు, సూర్యప్రకాశరావు, జగదీష్, ప్రసాద్, అమ్మిరాజు పాల్గొన్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం నేషనల్ హెల్త్ మిషన్ డిపిఎంఒ జి.లక్ష్మి పరిశీలించారు ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అమృతరావును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వైద్య సదుపాయాలు అందించాలన్నారు. సిబ్బంది పని తీరుపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగు పరచాలని కోరుతూ స్వచ్ఛ గొల్లప్రోలు నాయకులు డిపిఎంఒ జి.లక్ష్మికి వినతిపత్రం అందించారు. చేబ్రోలు పిహెచ్‌సిలో డిపిఎంఒ జి.లక్ష్మి ఆసుపత్రిలో అందుతున్న వైద్యాన్ని రికార్డ్స్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని, వ్యాధులపై అప్రమత్తంగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పిహెచ్సి వైద్యులు సంతోష్ వినీల్ సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి, మొక్కజొన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

రైతులు వేసిన పంటలకు సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే నత్రజని ఎరువులను ఉపయోగించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ సీతారామ శర్మ, డాక్టర్ రామభద్ర రాజు తెలిపారు. గురువారం మండలంలోని తాటిపర్తిలో పత్తి, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. నత్రజని ఎరువులను మోతాదులో మాత్రమే వాడాలని, పొటాషియం కూడా వాడుకుంటే పంటలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి గింజ నాణ్యత పెరుగుతుందని, మెట్ట సాగు చేసే రైతులు, మెట్ట జలగల వల్ల పంట నష్టం ఏమీ ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కెవివి. సత్యనారాయణ రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్యలో రోటరాక్ట్ కార్యవర్గం సభ

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో రోటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గ సభ నిర్వహించినట్టు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. రోటరీ క్లబ్ వందేళ్లలో దేశ, విదేశాలలో ఎంతో చరిత్ర కలిగి సేవా కార్యక్రమాలలో నిస్వార్థంగా ప్రజలకు అనేక రకాలైన సేవలందిస్తోందన్నారు. రోటరీ క్లబ్ వారు కళాశాల విద్యార్థులను సేవా కార్యక్రమాలలో ప్రోత్సహించడానికి ఆదిత్య డిగ్రీ కళాశాలలో రోటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక చేసి ప్రారంభ వేడుక నిర్వహించారు. డాక్టర్ బిఇవిఎల్ నాయుడు మాట్లాడుతూ కాకినాడ గోల్డెన్ జూబ్లీ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులను కూడా సేవలో భాగస్వామ్యం చేయడం శుభపరిణామం అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకినాడ గోల్డెన్ జూబ్లీ ప్రెసిడెంట్ డాక్టర్ టివి.గోపీనాథ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా నిర్వహించే కార్యక్రమాల వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, టి.తేజేశ్వరరావు, డి.అశ్విని పాల్గొన్నారు.

ఎస్ఐకు ఎంఎల్ఎ చినరాజప్ప పరామర్శ

ప్రజాశక్తి-సామర్లకోట

క్రైమ్ ఎస్‌క్కై గంగిరెడ్డి బలరామ్‌ను పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప గురువారం పరామర్శించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ హాస్పటల్లో వైద్య సేవలు పొంది ఇంటికి చేరుకున్న బలరామ్‌ను ఎంఎల్ఎ చినరాజప్ప, టిడిపి నాయకులు పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, నిమ్మకాయల కిరణ్, వల్లూరి దొరబాబు, కె.శ్రీను పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న పంచాయతీ అధికారి రవికుమార్

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చెందుర్తి, దుర్గాడ గ్రామాల్లో గురువారం జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రామంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం, క్లాప్ మిత్రలను, ట్రై సైకిళ్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని చెప్పారు. ఇఒపిఆర్‌డి వి.సాగర్ కుమార్, చెందుర్తి, దుర్గాడ పంచాయతీ కార్యదర్శులు, నాయకులు సూర్యచంద్రరావు, గంగా ఈశ్వరుడు ఉన్నారు.

ప్రతి ఎకరాకూ సాగు నీరు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

తిమ్మరాజు చెరువు ఆయకట్టు కింద సాగవుతున్న ప్రతి ఎకరాకు పుష్కలంగా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. ఈ మేరకు ఆమె గురువారం ఏలేరు రిజర్వాయర్ నుంచి తిమ్మరాజు చెరువుకు 25 క్యూసెక్కుల నీటి విడుదల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తిమ్మరాజు చెరువు ఆయకట్టు కింద 6 వేల ఎకరాలు భూమి సాగులో ఉందన్నారు. చివరి భూములకు సైతం నీరందించేలా పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు తరలించి భవిష్యత్తులో తిమ్మరాజు చెరువుకు 50 క్యూసెక్కుల నీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు డిసి డైరెక్టర్ ఎస్‌జివి.సుబ్బరాజు, నీటి సంఘం అధ్యక్షుడు సామంతుల కిషోర్, పిఎసిఎస్.అధ్యక్షుడు పెంటకోట మోహన్, కూటమి నాయకులు మేడిశెట్టి బాబీ, జ్యోతుల పెదబాబు, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, సూతి వీర ప్రభాకర్, చందువోలు రాజా, పలివెల శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

సొసైటీ అధ్యక్షునిగా తనిబాబు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కాజులూరు

దుగ్గుదుర్రు సహకార సంఘ అధ్యక్షునిగా యాళ్ల తనిబాబు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా దేవు పట్టాభి, మేడిశెట్టి తమ్మారావు ప్రమాణం స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. యాళ్ల తనిబాబు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం సంకల్పంతో పనిచేస్తానని సంఘాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని తెలిపారు. వీరిని జనసేన మండల అధ్యక్షుడు బొండా వెంకన్న, దాట్ల బుచ్చిబాబు, దూడల శంకరనారాయణ, కొప్పిశెట్టి స్వామి నాయుడు, అభినందించారు.

ఐవిఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి- పెద్దాపురం

ప్రతి పంచాయతీ పరిధిలో ఫీడ్ బ్యాక్ ప్రగతిలో భాగంగా నిర్వహిస్తున్న ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ప్రతి పంచాయతీ పరిధిలో అవగాహన కల్పించాలని ఎంపిడిఒ డి.శ్రీలలిత అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీలలిత, డిప్యూటీ ఎంపిడిఒ జిబి.శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి గ్రామ జనాభాకు సరిపడా విధంగా క్లాప్ మిత్రుల నియామకం, చెత్తను తీసుకువెళ్లే రిక్షాలు, యంత్రాల పనితీరుపై కార్యదర్శులతో చర్చించారు. అనంతరం బంగారు కుటుంబాల దత్తత స్వీకరణ మార్గదర్శకాలు వారికి వివరించారు.

బిఎల్ఒలకు ధ్రువపత్రాల అందజేత

ప్రజాశక్తి- తాళ్లరేవు

శిక్షణ పూర్తయిన బిఎల్ఒలకు గురువారం ధ్రువపత్రాలు అందజేశారు. రెండో రోజు 38 మందికి మాస్టర్ ట్రైనర్, ముమ్మిడివరం విఆర్ఒ కె.బాలాజీ శిక్షణ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన పరీక్షలలో ప్రతిభ కనబరిచిన వారికి తహశీల్దార్ పి.త్రినాథ్‌రావు, డిటి సూరిబాబు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కాదావల్లి జయలక్ష్మి, ఎంఎస్ఒ జిఎస్‌వి.రామకృష్ణ, ఎఎస్ఒ రమణ కుమార్, ఆర్ఐ జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నరసింహారావు నేత్రాల దానం

ప్రజాశక్తి- తాళ్లరేవు

తాళ్ళరేవు గ్రామానికి చెందిన కాటాడి నరసింహారావు అకస్మిక మరణం చెందారు. విషయం తెలిసిన సామాజిక కార్యకర్త ధూళిపూడి వెంకటరమణ కుటుంబ సభ్యులు ఆయన కుమారుడు రమేష్‌తో సంప్రదించి నేత్రదానం ప్రాముఖ్యతను తెలిపారు. నరసింహారావు కార్నియాలను కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్‌కు అందజేశారు. ఐ బ్యాంక్ సిబ్బంది రవి, నాని కార్నియాలను సేకరించారు, ఇంతటి విషాదసమయంలో కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయంపై వారిని పలువురు అభినందించారు.

వాహన తనిఖీలు

ప్రజాశక్తి-కోటనందూరు

ఎస్ఐ టి.రామకృష్ణ గురువారం పలు ప్రధాన రహదారుల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో నకిలీ, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నెంబర్ ప్లేట్లను తొలగించి, పది వాహనదారులకు జరిమానాలు విధించారు. ప్రతి వాహనదారుడూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, వారి వాహనాలకు చట్టబద్ధమైన నెంబర్ ప్లేట్లు ధరించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ తరహా నిబంధనల ఉల్లంఘనపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE :: KAKINADA
G.O.P. No. 51 / 2025
(In the matter of Sale of Minor's Property by Guardian)

Between:
Chellam Srilatha, W/o Late Ravi Kumar, Housewife, aged 35 years, Quarter No.HC/42, 3rd APSP, Ramanayyapeta, Kakinada, Kakinada District. ...Petitioner
and
Nil ...Resondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమారులు అయిన **Chellam Viswanath Raj** మరియు **Chellam Santha Hruday** మైనర్లు అయినందున పిటిషనర్ **Chellam Srilatha** గారు గార్డియన్ అయి ఉండి, సదరు మైనర్లు యొక్క చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో అనిర్దిష్టమైన వాటాను అమ్ముట కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ క్రింది తెల్పిన ఆస్తి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**04-08-2025** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉదయం **10.30** ని॥లకు హాజరు అయి ఆక్షేపణలు తెలియజేయవలెను.

SCHEDULE: East Godavari District, Kakinada Rural Mandal, Kakinada Registry, Vakalapudi Gram Panchayat, Vakalapudi Village, S.No.47/1A, 47/1B and 47/3 an extent of Ac.42-00 cents in L.P.No.44/84, resolution No.52/44, Plot No.6 an extent of 382 Sq. yards in which an extent of 129.66 Sq. Yards or 158.41 Sq. Meters of vacant site in two items bounded by:

Item No.1: 112.66 Sq. yards of vacant site:
East: 26.0 feet or 7.92 Mts - Item No.2 Joint passage way, **West:** 26.0 feet or 7.92 Mts - Site in Plot No.5, **South:** 39.0 feet or 11.88 Mts - 33 feet width Road, **North:** 39.0 feet or 11.88 Mts - Site belongs to Sade Rama Krishna in this number. Within the above boundaries an extent of 112.66 Sq. yards of vacant site with all easementary rights.

Item No.2: 51 Sq. yards of Joint Passage way:
East: 76½ feet or 23.30 Mts - Site in Plot No.7, **West:** 76½ feet or 23.30 Mts - Item No.1 to some extent, Site belongs to Sade Rama Krishna to some extent, Site belongs to Akula Venkata Atchuta Rama Krishna, **South:** 6.0 feet or 1.82 Mts - 33 feet width Road, **North:** 6.0 feet or 1.82 Mts - Open to Sky.
Within the above boundaries an extent of 51 Sq. Yards Joint unspecified 1/3rd share an extent of 17 Sq. Yards or 14.21 Sq. Meters with all easementary rights, etc.
Within the above two items an extent of 129.66 Sq. Yards or 158.41 Sq. Meters of vacant site with all easementary rights etc.

K.V.S.V.LAKSHMAJI RAO (VENU)
Advocate, D.No.6-1-9/1, Dusarlapudivari Street, KAKINADA, Cell: 9866211196

కాకర్ల వీధిలో ఘనంగా మరిడమ్మ సంబరం

ప్రజాశక్తి - పెద్దాపురం

వేషదారులను అభినందిస్తున్న గోలి రామారావు

స్థానిక మరిడమ్మ అమ్మవారి కాకర్ల వారి వీధి సంబరం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంబరంలో పురాణ పాత్రల వేషధారణలతో బాలలు రిక్షాలపై, పెద్దలు ట్రాక్టర్లపై ప్రదర్శించిన వేషధారణలు యాత్రికులను, ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో ఈ సంపరాన్ని తిలకించారు. ఈ సంబరం ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గోలి రామారావు, నిమ్మకాయల రంగనాగ్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, జిగిని రాజేష్, డిఎస్‌పి శ్రీహరి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని సంబరం వేష దారులందరినీ అభినందించారు. సంబరంలో ఏర్పాటు చేసిన గరగల నృత్యాలు, కాళికా వేషాలు, పెద్దపులాటలు, ప్రాచీన జానపద కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సిఐ విజయ శంకర్, ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సంబరాన్ని కమిటీ సభ్యులు పొలమర శెట్టి సత్తి బాబు, కానుబోను బోస్, గంద్రేటి రాంబాబు, కానుబోను ప్రకాష్, కంచి రాంబాబు, రాజమంద్రపు కష్ణ, బొడ్డేటి మణికంఠ పర్యవేక్షించారు.

హాకీ టోర్నీ, ఆర్మీ ర్యాలీకి ఏర్పాట్లు చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలో నిర్వహించనున్న జాతీయ జూనియర్ హాకీ ఉమెన్ ఛాంపియన్‌షిప్, ఆర్మీ ర్యాలీ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఆర్మీ ర్యాలీ, ఉమెన్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించి కాకినాడ క్రీడా మైదానంలో ఏర్పాట్లను గురువారం జెసి రాహుల్ మీనా రెవెన్యూ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 20వ వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, 3 నుంచి 20వ తేదీ వరకు జాతీయ జూనియర్ హాకీ ఛాంపియన్షిప్ పోటీలు కాకినాడలో జరగనున్నాయన్నారు. ఆర్మీ ర్యాలీకి రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు హాజరుకానున్నారు. హాకీ ఛాంపియన్షిప్ పోటీలకు దేశ వ్యాప్తంగా 500 మంది మహిళా క్రీడాకారులు, 200 మంది సహాయక సిబ్బంది పాల్గొంటారని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, ఎడిసి కెఎఎస్ఇ వెంకటరావు అధికారులు పాల్గొన్నారు.

శక్తి యాప్ మహిళల చేతిలో పాశుపతాస్త్రం

ప్రజాశక్తి - జగ్గంపేట

శక్తి యాప్ గురించి వివరిస్తున్న సిఐ శ్రీనివాస్

శక్తి యాప్ మహిళల చేతిలో పాశు పతాస్త్రం అని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాల, హైస్కూల్, బిసి బాలికల వసతి గృహంలో శక్తి యాప్‌పై అవగాహన సదస్సులు నిర్వ హించారు. మహిళలు, బాలికలపై వేధింపులు, దాడులు, నేరాలు, మోసాల గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి సిఐ విద్యార్థినులకు వివరించారు. వాటి నివారణకు మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

ప్రజా అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-కోటనందూరు

ప్రజా అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం విప్, తుని ఎంఎలఎ యనమల దివ్య అన్నారు. గురువారం బోధవారం, తాటిపాక గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాల్లో ఎంఎల్ఎ దివ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాడి రాజబాబు, పోతల సూరిబాబు, అంకమ్మరెడ్డి రమేష్, అంకమ్మరెడ్డి బుల్లిబాబు, వెలగా వెంకటకృష్ణారావు, షేక్ నవాజ్ జానీ, పెనుముచ్చు నాగేశ్వరరావు, సామినేడి కృష్ణార్జున, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the VII Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 1146/2024
Between:
Naraharisetti Lakshmi Narayana Sai Swaroop ...*Plaintiff*
AND
Pulla Srilakshmi ...*Defendant*
To:
Pulla Srilakshmi, W/o. Ramu, House Wife, R/o. D.No. 4-87, Panchayat Back side, Sarpavaram, Kakinada, Kakinada Rural Mandal, Kakinada Dist.,

వాదికి రావలసిన బాకీ నిమిత్తం పై దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది. 30-7-2025వ తేదీకి వాయిదా అయి వున్నది.** మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయి మీరు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

చక్కా ఎన్.వి.ఎస్.శ్రీనివాస్
అడ్వకేట్, కాకినాడ
సెల్: 9848293766

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
E.P.No.4/2023 in OS.No.704/2015
Between:-
జుజ్జరపు శ్రీహరి మరియు వగయిరాలు ...డిక్రిహోల్డర్
మరియు
రాయవరపు వీర వెంకటేశ్వరరావు ...జడ్జిమెంటు డెబ్టర్
జడ్జిమెంటు డెబ్టర్:-
రాయవరపు వీర వెంకటేశ్వరరావు, తండ్రి రామసుందరరావు, వయస్సు 76సం॥లు, ప్రోపర్టీ ఓనర్, వ్యాపారము, డోర్‌నెం.7-1A-16, రమణయ్యపేట, కాకినాడ.
పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటీషన్‌లో, JDR కు Or 21,Rule 66 నోటీసులు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తము **ది.05-08-2025** సం॥ తేదీన ఉదయం **గం.10.30ని॥లకు** మీరు స్వయంగాగాని మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసు కొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
R.T.CHOWDARY
డిక్రి హోల్డర్ తరుపున అడ్వకేట్
సెల్.9440702610

SUMMONS
(Substitute Service under order V Rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE : KAKINADA
I.A.809/2025 in O.S.55/2025
Between :
Kovvuri Madhan Mohan Reddy ..Petitioner/Plaintiff
And
Karri Veera Raghava Reddy and Others ...Respondents/Defendants
To,
Karri Chandra Sekhara Reddy, S/o. Karri Vani, Aged 45 years, Private Job, R/o. Door No. 59-19-11/3, Pastorpeta, Kakinada - 533002.
(Respondent No.7/Defendant No.7)
That as per the orders of the Hon'ble Court Notice is hereby published that you shall appear before the Hon'ble Court on **19-08-2025** either in Person or through your Advocate **at 10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court Dated: 14-07-2025.
BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street, KAKINADA. Cell: 9848945055

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.183/2022 In O.S.No.12/2017
చిడం శ్రీ రామమూర్తి ...పిటీషనరు
మరియు
చిడం లక్ష్మి వగైరాలు ...రెస్పాండెంట్లు
13వ రెస్పాండెంటు :
కోన మురళీకృష్ణ, S/o. (లేటు) అప్పారావు, ఎలక్ట్రీషియన్, డోర్ నెం.3-1-147, మార్కండ్రాజుపేట, తుని.
కోర్టు వారి ఆర్డరుపై తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావాలో ప్రతివాదిగా చేర్పించమని పిటీషను దాఖలు చేసినందున మీ హాజరు నిమిత్తమై నోటీసులు వంపుతుండగా మీరు అందుకోకుండా ఉన్నందున, ఇందుమూలంగా తెలియచే యునదేమనగా పై నెంబరు పిటీషను వాయిదా **ది. 21-07-2025న** ఉన్నందున, సదరు తేదీన పై కోర్టువారి ఎదుట మీరు **ఉదయంగం. 10-30 ని॥లకు** స్వయంగా కాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు కాని ఎడల మీ వరోక్షమున తీర్మానించబడునని గ్రహించగలరు.
కొత్త మాణిక్యాలరావు, న్యాయవాది
అన్నపూర్ణ థియేటర్ వెనుక, కుంతి మాధవనగర్, పిఠాపురం
పిఠాపురం. ది.16-07-2025 సెల్: 94403 41790

ఎంఎల్ఎకు నేతల కృతజ్ఞత

సామర్లకోట : సామర్లకోట పిఎసిఎస్ అధ్యక్షునిగా రెండోసారి పైన్ని శ్రీనివాసరావును నియమించినందుకు గురువారం పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పకు టిడిపి నాయకులు కతజ్ఞతలు తెలిపారు. అచ్చంపేటలోని ఎంఎల్ఎ నివాసంలో సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాసరావు ఎంఎల్ఎ చినరాజప్పను సత్కరించి మెమెంటోను అందజేశారు.

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 3/2024
I.A. No. 4/2024
O.S. No. 78/2023
Between:
Reddy Ratnam and Another -పిటీషనర్లు/వాదులు
AND
Anasuri Srinivasa Rao and Others -రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
To:
Gunnam Ranga Rao, S/o. Viswanatham, D.No. 70-2-143/2A, Flat No. 304, Iswaryambica Apartments, Opp: Ashram Public School Road, Ramanayyapeta, Kakinada.
-3వ రెస్పాండెంటు/ 3వ ప్రతివాది
పై నెంబరు దావాలోను, 3వ ప్రతివాది మరియు I.A. No. 3/2024, I.A. No. 4/2024 పిటీషన్లలోను 3వ రెస్పాండెంటు అయిన మీకు దావా సమన్సు/నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ యొక్క హాజరు నిమిత్తం ది. **28-7-2025**నకు వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలున్న తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
భద్రిరాజు సుబ్బారావు
వాది తరపు అడ్వకేటు
కాకినాడ కాకినాడ
ది.14-7-25 సెల్: 9390209021

మహారాజశ్రీ నిడదవోలు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.206/2024 & O.S.No:157/2024
మరియు O.S.No:157/2024
Between : శ్రీ చెక్కా B.K.S.V. రవికుమార్ తండ్రి : సర్వేశ్వరావు, హిందువు, Age 45 సం॥లు వ్యాపారం, కృష్ణాబుక్‌స్టాల్, నిడదవోలు ...పిటీషనరు (వాది)
And
శ్రీ ఆనందం సూరిబాబు, తండ్రి : మార్కండేయులు, హిందువు, వ్యాపారం, Age 48 సం॥లు, డి.నెం. 2-24-10, శాంతినగర్, నిడదవోలు ... రెస్పాండెంటు (ప్రతివాది)
ఈ నెంబరు దావాలోని ప్రతివాది అయిన శ్రీ ఆనందం సూరిబాబు మరియు IA 206/2024 లోని రెస్పాండెంటు అయియున్నారు. సదరు దావా గ్రంధంలోని ప్రతివాది IA లోని రెస్పాండెంటు శ్రీ కోర్టు వారు పంపిన నోటీసు దావా సమన్లు తీసుకొనక తప్పించుకొనుటవలన సదరు రెస్పాండెంటు / ప్రతివాది పై కోర్టు వారి ఎదుట ది.23-7-2025 పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారాగా గానీ హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో సదరు గ్రంధములు పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు
శ్రీ Y. శ్రీనివాస రావు
పిటీషనరు (వాది) తరపు అడ్వకేట్, నిడదవోలు. సెల్ : 98499 80905
ప్రదేశం : నిడదవోలు, తేది : 23.06.2025

దస్తావేజులు పోయినవి
తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామానికి చెందిన రాయుడు సూర్యనారాయణ కు గల ఆర్ ఎస్ నెం **327/ 1** లో 193.75 చదరపు గజాలకు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం **4147/2015** డాక్యుమెంట్ ది **01-7 -2025** తేదీన జిరాక్స్ తీసుకోను నిమిత్తం గౌరీపట్నం నుండి దేవరపల్లి వస్తుండగా దారి మార్గ మధ్యలో పడిపోయినవి.దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు
రాయుడు సూర్యనారాయణ
గౌరీపట్నం, దేవరపల్లి మండలం
తూర్పుగోదావరి జిల్లా
సెల్ :9959737114

పాస్‌పోర్ట్ పడిపోయినది
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం కె.ఏనుగుపల్లి గ్రామానికి చెందిన సానబోయిన మంగాయమ్మ భర్త: వెంకట నర్సయ్య పాస్‌పోర్ట్ పడిపోయినది. పాస్ పోర్ట్ నెం. **p2276633 ది. 4-07-2025** వ తేదీన కె. ఏనుగుపల్లి నుండి పి.గన్నవరం జిరాక్స్ తీయించుటకు వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినది.దొరికిన వారు ఈ క్రింద అడ్రస్ కు అందజేయగలరు.
సానబోయిన మంగాయమ్మ
భర్త: వెంకట నర్సయ్య
కె.ఏనుగుపల్లి గ్రామం, పి.గన్నవరం మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 9705216067

Or.5R.1&5CPC
దావా సమను మరియు నోటీసు
మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.17/2022 మరియు
I.A.54/2022 in O.S.17/2022
Between:-
ముత్తాబత్తుల లక్ష్మి ...వాది/పిటీషనర్
మరియు
పాము కృష్ణ కుమారి వగైరా ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు
To:-
1వ ప్రతివాది/రెస్పాండెంట్: పాము కృష్ణ కుమారి, భర్త :పాము ప్రసాద్, డోర్ నెంబర్,1-501/1, రాయుడుపాలెం, కాకినాడ.
2వ ప్రతివాది/రెస్పాండెంట్: కాశి సుదర్శనమ్మ, భర్త:లేట్ రామ మూర్తి, గానుగు వీధి, దానవాయిపేట, రాజమహేంద్రవరం.
పై నెంబరు దావాలో మరియు పిటీషన్లో మీకు కోర్టు వారు ఎన్నిసార్లు దావా సమన్లు మరియు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై దావా మరియు పిటీషన్ మీ హాజరు నిమిత్తము ది.23-7-2025 కు వాయిదా వేసి యున్నారు. కావున మీరు సదరు తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10.30 ని॥లకు స్వయంగా కాని లాయరు గారి ద్వారా గాని హాజరై తమ అభ్యంతరములు తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున దావా మరియు పిటీషన్ తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియ చేయడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
జి.వి.రామారావు
అడ్వకేట్
ముమ్మిడివరం ముమ్మిడివరం
తేది.17-07-2025 సెల్.9290286024